క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో గాయత్రి యజ్ఞం



భక్తిగీతాలు ఆలపిస్తున్న కళాకారులు

జియ్యమ్మవలస: మండలంలోని తాళ్లడుమ్మ గ్రామంలో 24 కుండముల గాయత్రి యజ్ఞం శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హరిద్వార్ శాంతికుంజ్ వారి ఆధ్వర్యంలో దేశమంతటా జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా తాళ్లడుమ్మ గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో కూడా ఇక్కడ యజ్ఞం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. 2024 ఫిబ్రవరి 21 నుంచి 25వ తేదీ వరకు జరిగే అశ్వమేధ మహాయజ్ఞం జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో హరిద్వార్ శాంతి కుంజు నుంచి శివాజీ, రామ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వే తేదీ మార్పు

జియ్యమ్మవలస: మండలంలో ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహించాల్సిన కులగణన సర్వే తేదీ మార్పు చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు ఓ ప్రకటనలో శుక్రవారం వెల్లడించారు. డిసెంబరు 10వ తేదీన సర్వే చేయడం ప్రారంభమవుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ఆలయ చైర్మన్‌గా కేతిరెడ్డి



కేతిరెడ్డి కూర్మినాయుడు

గరుగుబిల్లి: మండలంలోని నాగూరు గ్రామంలో ఉన్న శ్రీచంద్రశేఖర స్వామి ఆలయ చైర్మన్‌గా కేతిరెడ్డి కూర్మినాయుడును నియమిస్తూ దేవాదాయ శాఖ విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఎస్.సుజాత శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా కూర్మినాయుడు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు, దాతలు, గ్రామస్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, ఎంపీపీ ఉరిటి రామారావు, జెడ్పీ వైస్‌చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి.జగన్‌మోహనరావు



మాట్లాడుతున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి జగన్‌మోహనరావు

కొమరాడ: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి.జగన్‌మోహనరావు సూచించారు. శుక్రవారం మండలంలోని చంద్రంపేట గ్రామంలో జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంను పరిశీలించిన ఆయన ప్రస్తుతం మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా ఎక్కడైనా వృద్ధులు, పిల్లల్లో శ్వాసపరమైన సమస్యలు ఉంటే వారికి వద్దకు వెళ్లి, తక్షణమే చికిత్స అందజేయాలని తెలిపారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, చిన్నారుల వివరాలు, వారి ఆరోగ్యంపై ఆరాతీశారు. రక్తహీనత, తక్కువ బరువుతో బాధపడుతున్న వారికి ఐరన్‌మాత్రలు, పౌష్టికాహారం పంపిణీ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మలేరియా, డెంగీ జ్వరాలు ప్రబలకుండా చూడాలని, ఫ్రైడే డ్రైడే కార్యక్రమం పక్కాగా నిర్వహించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



రికార్డులు తనిఖీ చేసి, సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరి

భామిని: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి హెచ్చరించారు. మండలంలోని బత్తిలి గ్రామ సచివాలయం సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. క్రమం తప్పకుండా సిబ్బంది హాజరు కావాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వారంలో మూడు రోజుల పాటు వలంటీర్లు సచివాలయంలో విధుల్లో ఉండాలన్నారు.

ముమ్మరంగా వరికోతలు



గురండిలో యంత్ర సహాయంతో వరికోత చేయిస్తున్న దృశ్యం

భామిని: మండల వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కూలీలను పెట్టి కొందరు, యంత్ర సహాయంతో మరికొందరు కోతలు చేయిస్తున్నారు. మండలంలోని బత్తిలి, కాట్రగడ-బి, బొమ్మిక, గురండి, బిల్లుమడల్లో నూర్పిడి కూడా జరిగిపోతున్నాయి.

వైఎస్సార్ సీపీతోనే..
అభివృద్ధి, సంక్షేమం

- వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



చినమంగళాపురంలో ఆర్‌బీకేను ప్రారంభిస్తున్న వైవీ సుబ్బారెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

పాలకొండ/వీరఘట్టం

వైఎస్సార్ సీపీతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమని ఉత్తరాంధ్ర వైఎస్సార్ సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. పాలకొండ మండలంలోని చినమంగళాపురం గ్రామంలో రూ.28 లక్షల వ్యయంతో కొత్తగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని వారంతా కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు బాగుండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తపన అని అన్నారు. అనేకానేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలందరికీ మేలు చేస్తున్న ఘనత ఆయనదేనన్నారు. గ్రామీణుల అభివృద్ధి ఆకాంక్షిస్తూ ప్రతీ గ్రామ సచివాలయం పరిధిలో రూ.20 లక్షల వ్యయంతో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. దీంతో పాటు అర్హులైన ప్రతిఒక్కరికీ పారదర్శకంగా పథకాలు అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఒకప్పుడు ఏ రకమైన ప్రభుత్వ సేవలు కావాలన్నా మండల కేంద్రాలకు వెళ్లాల్సిన దుస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు అలా లేదని, గ్రామాల్లోని సచివాలయాల్లోనే ప్రభుత్వ సేవలు ఉచితంగా అందుతున్నాయన్నారు. ఆర్‌బీకేల ద్వారా విత్తనాలు అందివ్వడం దగ్గర నుంచి సాగు సలహాలు, సూచనలు, పంట కొనుగోలు వరకు ప్రభుత్వమే అన్ని చర్యలు తీసుకుంటుండడంతో రైతులకు వ్యవసాయం చేయడం సులువైందన్నారు. ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని అయితే వాటిని ప్రజలు నమ్మడం లేదన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఏ ఇంటికి వెళ్లినా ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. జనమంతా మళ్లీ మళ్లీ సీఎం జగనే సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, అధికారంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఇదే గ్రామం నుంచి బైక్ ర్యాలీగా పాలకొండ మండల కేంద్రంలో జరిగే సామాజిక సాధికార బస్సుయాత్ర, భారీ బహిరంగసభకు చేరుకున్న సదరు నేతలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించి, మరోసారి సీఎం జగనన్నను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఈ యాత్రను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, సర్పంచ్ గోగుల కల్యాణి, పాలకొండ, వీరఘట్టం, సీతంపేట, భామిని మండలాల పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిజిటల్ స్క్రీన్‌లు ఏర్పాటు..

వీరఘట్టం/పాలకొండ: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో ప్రజలకు చేసిన మేలును వివరించడమే లక్ష్యంగా పాలకొండ నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర జనసంద్రమైంది. పాలకొండ, వీరఘట్టం, భామిని, సీతంపేట మండలాల్లోని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు అమితమైన అభిమానంతో సభా ప్రాంగణానికి చేరుకోవడంతో సభ ఆవరణం కిక్కిరిసింది. కార్యక్రమంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశం ప్రజలందరికీ తెలిసేలా డిజిటల్ స్క్రీన్‌లు, బోర్డులు ఏర్పాటు చేశారు. చినమంగళాపురం గ్రామం నుంచి పాలకొండ ప్రధాన రోడ్డులోని ఆర్‌సీఎం చర్చి వరకు ఉన్న ప్రధాన రోడ్డంతా పార్టీ జెండాలు, టోపీలతో కార్యకర్తలు నిండిపోయారు. సభకు జనాలు తరలిన తీరు చూస్తుంటే మరోసారి వైఎస్సార్ సీపీ విజయం తథ్యమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



సామాజిక సాధికార సభకు హాజరైన ప్రజలు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

భామిని: పాలకొండ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రధానంగా సీతంపేట మన్యం గిరిజనుల సంప్రదాయ నృత్యాలు, తప్పెటగుళ్లు, తీన్‌మార్ డప్పువాయిద్యాల ప్రదర్శనలు చూపరులను అలరించాయి.



భామిని: డప్పువాయిద్యాల ప్రదర్శన

ఉప్పొంగిన అభిమానం



పాలకొండ రూరల్: ఉత్సాహంగా పాలకొండ బయలుదేరిన బైక్ ర్యాలీ

పాలకొండ రూరల్: మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సుయాత్రకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్దఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు బైక్‌లతో ర్యాలీగా వెళ్లారు. వీరితో పాటు వేలాది మంది బస్సులు, ట్రాక్టర్లు, ఆటోల్లో స్వచ్ఛందంగా యాత్రకు వెళ్లి, పార్టీపై తమకున్న అభిమానం చాటుకున్నారు.

జై జగన్.. జై వైఎస్సార్ సీపీ..

సీతంపేట: పాలకొండలో జరిగిన వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార యాత్రకు సీతంపేట ఏజెన్సీలోని పార్టీ శ్రేణులంతా తరలివెళ్లారు. దారి పొడవునా జై జగన్.. జై వైఎస్సార్ సీపీ నినాదాలు చేసుకుంటూ వెళ్లి, ప్రధాన ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.ఆదినారాయణ, ఏఎంసీ చైర్మన్ హిమరక మోహనరావు, పార్టీ మండల కన్వీనర్ సుమిత్రారావు తదితరులు పాల్గొన్నారు.



సీతంపేట: యాత్రకు వెళ్లే ముందు జై జగన్ అని నినాదాలు చేస్తున్న పార్టీ అభిమానులు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర, మంత్రి నాగార్జున, ఎమ్మెల్యేలు కళావతి, పుష్పశ్రీవాణి, రెడ్డి శాంతి, ఎంపీ మాధవి



నేతల రాకకోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న పార్టీ కార్యకర్తలు



సభ ప్రారంభానికి ముందు జానపద కళాకారుల ప్రదర్శన

గిరిజన గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

కురుపాం: గిరిజన గ్రామాల అభివృద్ధే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలోని వలసబల్లేరు గ్రామ పంచాయతీలోని గిరిశిఖర గ్రామాలైన వెలగమానుగూడ, ఆగంగూడలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ఆమె శుక్రవారం భూమిపూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఐటీడీఏ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రూ.2.35 కోట్ల ఉపాధి హామీ పథకం నిధులతో పనులు చేపట్టనున్నారన్నారు. గతంలోని టీడీపీ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే పరమావధిగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా జగనన్న పాలనపై ప్రశంసల వర్షం కురుస్తోందన్నారు. ప్రతీ గిరిజన గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తున్నానన్నారు. గిరిశిఖర గ్రామాలకు సైతం ఇప్పుడు విద్యుత్, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతులు ఉన్నాయంటే దానికి కారణం సీఎం జగనేనన్నారు. అనంతరం ఐటీడీఏ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడి, పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బిడ్డిక కుసుమ, కురుపాం ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ సుజాత, వైస్ ఎంపీపీలు అన్నాజీరావు, రంగారావు, ఎంపీటీసీలు విద్యారాణి, కృష్ణవేణి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందిరాకుమారి, వైఎస్సార్ సీపీ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి ఎస్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'



బీరుపాడులో సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న దృశ్యం

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని బీరుపాడు, చినగీసాడ గ్రామ పంచాయతీల్లో ఎంపీడీవో ఎస్.సాల్మన్‌రాజు పర్యవేక్షణలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం సీనియర్ సిటిజన్లను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ కురుపాం నియోజకర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

సీతంపేట: సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో కె.గీతాంజలి సూచించారు. మండలంలోని పులిపుట్టి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం సందర్శించిన ఆమె సిబ్బంది హాజరు, రికార్డులను పరిశీలించారు. ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, స్పందన కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. అనంతరం ఈతమానుగూడలో పర్యటించిన ఆమె అక్కడి అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరాతీశారు. క్రమం తప్పకుండా లబ్ధిదారులకు పౌష్టికాహారం అందజేయాలని తెలిపారు. అక్కడి నుంచి హడ్డుబంగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఆమె, అక్కడి విద్యార్థినులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పరిశీలించారు. బాగా చదువుకుని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పయనం



విశాఖపట్నం బయలుదేరిన క్రీడాకారులు

సీతంపేట: విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు మండల కేంద్రం నుంచి శుక్రవారం బయలుదేరారు. జన జాతీయ గౌరవ దివస్‌లో భాగంగా చేపట్టే వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో ఎంపికైన 9 మంది విద్యార్థులు పాల్గొంటారని డిప్యూటీ ఈవో ఎ.లిల్లీరాణి తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ మళ్లీ జగనే సీఎం కావాలి

వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి) కార్యక్రమంతో జై జగన్, జై వైఎస్సార్ సీపీ నినాదాలతో గ్రామాలు హోరెత్తుతున్నాయి. ప్రభుత్వం చేసిన మేలును వివరించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో శుక్రవారం పార్టీ నేతలు ఇంటింటికీ వెళ్లి, నాలుగున్నరేళ్లుగా జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డులు, పార్టీ జెండాలు ఆవిష్కరించారు. గతంలోని టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలని, మేలు జరిగిందంటేనే వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి, పార్టీని గెలిపించాలని కోరుతున్నారు. ఏ ఇంటికి వెళ్లినా, ఎవరినడిగినా జగనన్నే మళ్లీ మళ్లీ సీఎం కావాలని జనం కోరుకుంటుండడం పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపుతుండడం విశేషం. -సాక్షి నెట్‌వర్క్.



కొమరాడ: ఉలిపిరిలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్యామల, జెడ్పీటీసీ లక్ష్మి



కురుపాం: గుజ్జువాయిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ నాగేశ్వరరావు



గుమ్మలక్ష్మీపురం: సంక్షేమ పథకాల బోర్డు వద్ద ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది



కురుపాం: గుజ్జువాయిలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ సుజాత తదితరులు



గుమ్మలక్ష్మీపురం: పి.ఆమిటిలో పార్టీ జెండా ఆవిష్కరణలో ఎంపీపీ దీనమయ్య తదితరులు

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో గీతాంజలి

సీతంపేట: విద్యార్థులు బాగా చదువుకుని, భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంపీడీవో కె.గీతాంజలి ఆకాంక్షించారు. స్థానిక గిరిజన బాలురు గురుకుల పాఠశాలను శుక్రవారం సందర్శించిన ఆమె విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, విద్యాబోధన, పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం నాణ్యమైన విద్యనందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆ తర్వాత పదో తరగతి విద్యార్థుల వద్దకు వెళ్లి, వివిధ ప్రశ్నల ద్వారా విద్యార్థుల విద్యాసామర్థ్యాలు గమనించారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటాలని, మంచి మార్కులతో పాస్ అయితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. పదో తరగతిలో ఉత్తమ మార్కుల సాధన, పోటీ పరీక్షలకు సిద్ధం కావడంపై అవగాహన కల్పించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ తిరుపతిరాజు తదితరులు ఉన్నారు.